

మీ జీకే.. ఓకేనా?

# కరెంట్ మీటర్

1. ఒకప్పుడు భారతీయ రహదారుల మీద రాజసంతో దూసుకుపోయిన ఓ కారు మళ్లీ మార్కెట్లోకి రానుందని వార్తలు వచ్చాయి. ఆ బ్రాండ్ ఏది?

2. త్వరలో జరగబోయే యునైటెడ్ కింగ్‌డమ్ పార్లమెంట్ ఎన్నికల్లో లేబర్ పార్టీ ఓ తెలంగాణ బిడ్డను బరిలో నిలిపింది. కొత్తగా ఏర్పడిన నార్త్ బెడ్‌ఫోర్డ్‌షైర్ నుంచి ప్రాతినిధ్యం వహించనున్న ఆ అభ్యర్థి ఎవరు?

3. టీ20 మ్యాచ్‌లు అంటే బ్యాటర్లకు పండగ. పరుగుల మీద పరుగులు... రికార్డుల మీద రికార్డులు హోరెత్తుతాయి. అలాంటిది ఓ జట్టు మాత్రం ఒక టీ20 మ్యాచ్‌లో కేవలం 12 పరుగులకే ఆలౌట్ అయ్యింది. ఆ జట్టు ఏది?

4. లైవ్స్ ఆఫ్ గర్ల్స్ అండ్ వుమెన్, హు డూ యు థింక్ యు ఆర్?, ద మూన్స్ ఆఫ్ జుపీటర్ తదితర ప్రసిద్ధ రచనలతో ప్రతిష్ఠాత్మక నోబెల్ సాహిత్య పురస్కారం గెలుచుకున్న రచయిత్రి మే 14న మరణించారు. ఆమె ఎవరు?

5. బాలీవుడ్ నటుడు కార్తిక్ ఆర్యన్ ప్రధానపాత్రలో 'చందూ చాంపియన్' అనే చిత్రం రూపొందుతున్నది. బజరంగీ భాయిజాన్, ఏక్ థా టైగర్ చిత్రాల ఫేమ్ కబీర్ ఖాన్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని ఎవరి జీవితం ఆధారంగా నిర్మిస్తున్నారు?

6. మే 13న అమెరికా అధ్యక్ష నివాసం వైట్‌హౌస్‌లో ఆసియా అమెరికన్లు, స్థానిక హవాయి, పసిఫిక్ ద్వీపవాసులపై అధ్యక్షుడి సలహా సంఘం సమావేశం జరిగింది. ఇందులో ఓ ప్రసిద్ధ భారతీయ గీతాన్ని ఆలపించారు. ఓ భారతీయ వంటకాన్ని అతిథులకు రుచి చూపించారు. అవేంటి?

7. ప్రపంచ వ్యవసాయ వైవిధ్యాన్ని పరిరక్షించడానికి నార్వే సమీపంలోని స్వాల్‌బర్డ్ దీవిలో విత్తనాల నమూనాలను భద్రపరుస్తున్న వారికి 'వరల్డ్ ఫుడ్ ప్రైజ్—2024' లభించింది. దాదాపు 12.5 లక్షల విత్తనాల నమూనాలు భద్రపరిచిన ఆ విత్తన బ్యాంక్ నిర్మాతలు ఎవరు?

8. భూమ్మీద అత్యంత ఎత్తయిన పర్వతం ఎవరెస్ట్. ఈ పర్వత శిఖరాన్ని ఒకసారి అధిరోహించడమే గొప్పగా భావిస్తారు. అలాంటిది ఓ వ్యక్తి మాత్రం ఏకంగా 29 సార్లు అధిరోహించి తన రికార్డును తానే అధిగమించాడు. ఆ సాహసికుడు ఎవరు?

9. ఇటీవల ప్రపంచంలో తొలిసారి పంది కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ చేయించుకున్న తొలి వ్యక్తి మృతిచెందాడు. అతని పేరేంటి?

10. భారతదేశ పాలనలో సివిల్ సర్వీసులను ఉక్కుచట్రంగా పరిగణిస్తారు. అలాంటి వ్యవస్థను సరికొత్తగా ఆవిష్కరించాల్సిన అవసరం ఉందంటూ... రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు తన అనుభవాలతో రాసిన పుస్తకం ఏది?




## జవాబులు

1. హిందూజా మోటార్స్ అంబాసిడర్
2. ఉదయ్ నాగరాజు
3. మంగోలియా (జపాన్‌పై)
4. ఏలిస్ మన్రో (92)
5. భారతదేశ మొదటి పారాలింపిక్ స్వర్ణ పతక విజేత మురళీకాంత్ పేట్కర్
6. సారే జహాసే అచ్ఛా... గీతం, పానీపూరి
7. కేరీ ఫోలర్, జెఫ్రీ హాటిన్
8. నేపాల్‌కు చెందిన కామి రీటా షెర్పా
9. రిచర్డ్ స్లీమాన్
10. జస్ట్ ఏ మెర్సినరీ: నోట్స్ ఫ్రమ్ మై లైఫ్ అండ్ కెరీర్